ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలి

- ఎస్పీ సింధు శర్మ



సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రతి ఒక్క పోలీస్ అధికారి అంకితభావంతో విధులు నిర్వహించాలని తమ దగ్గరకి వచ్చే ప్రతి ఫిర్యాదును అతి త్వరగా చర్యలు తీసుకొని పరిష్కరించాలని సీపీ సింధు శర్మ అన్నారు. కామారెడ్డి సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో జిల్లా పోలీసు అధికారి సింధూ శర్మ మంగళవారం నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. నేరాల వివరాలు తెలుసుకొని కేసుల ఫైళ్లను పరిశీలించారు. ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్ కోర్టుల్లో పరిష్కారం అయ్యే విధంగా అందరు కృషి చేయలని అధికారులకు సూచించారు. సమావేశంలో డిసిఆర్ బి డిఎస్పి మదన్ లాల్, కామారెడ్డి డిఎస్పీ ఆర్. ప్రకాష్ , ఎస్బి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, కామారెడ్డి పట్టణ సీఐ, కామారెడ్డి రూరల్ సీఐ, బిక్నూర్ సిఐ, కామారెడ్డి సబ్ డివిజనల్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

బుధవారం | డిసెంబర్ 20, 2023 | www.navatelangana.com

డబుల్‌బెడ్ రూం ఇవ్వలేదని సర్పంచ్‌పై దాడి

- కార్యాలయంలో పెట్రోల్‌పోసి నిప్పు



నవతెలంగాణ-భిక్కనూర్

డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఓ యువకుడు పెట్రోల్‌బాటిల్‌తో హల్‌చల్ చేశాడు. జీపీ కార్యాలయంలో సర్పంచ్‌తో వాగ్వాదానికి దిగి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్‌తో ఫర్నిచర్ మీద పోసి నిప్పుపెట్టాడు. స్థానికులు, సర్పంచ్ హుటాహుటిగా కుర్చీ, టేబుల్ బయట పడేయడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటన కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలంలోని సిద్ధ రామేశ్వర నగర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది.

వివరాలు మెయిన్‌లో..

ఆత్మస్థైర్యంతో సాగితే విజయం

- అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

దివ్యాంగులు ఏ రంగంలోనూ ఎవరికి తీసిపోరని, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే ప్రతి ఒక్కరూ అనుకున్న లక్ష్యాలను సాధించి విజయాలను సొంతం చేసుకోగలుగుతారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉద్బోధించారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకను నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మేయర్ దండు నీతూ కిరణ్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా రంగాల్లో దివ్యాంగులు ప్రదర్శిస్తున్న ప్రతిభా పాటవాలను గుర్తు చేస్తూ వారిని కొనియాడారు. విద్యా, రాజకీయ రంగాలతో పాటు క్రీడలు, ఉన్నత ఉద్యోగాలు, వ్యాపారాలు ఇలా ఏ రంగంలో చూసినా దివ్యాంగులు సమాజంలోని సకలాంగులకు ఎంత మాత్రం తీసిపోకుండా తమ ప్రతిభను చాటుకుంటున్నారని, పైపెచ్చు కొంతమంది నైపుణ్యాల ప్రదర్శనలో ఒకింత ముందంజలో ఉంటున్నారని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ, మరింత ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, తద్వారా అనేక అద్భుతాలు ఆవిష్కరించాలని ఆకాంక్షించారు. శారీరక లోపం విజయ సాధనకు ఎంతమాత్రం అడ్డంకి కాదని, మానసిక దృఢత్వంతో ఆత్మ విశ్వాసాన్ని ఆయుధంగా మల్చుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రంగాల్లో దివ్యాంగులకు చేయూతను అందిస్తున్నాయని, ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఎలక్షన్ కమిషన్ సైతం ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్స్, ర్యాంపులు, ప్రత్యేక బ్యాలెట్ పేపర్లు వంటి సదుపాయాలను అందుబాటులో ఉంచిందని గుర్తు చేశారు.

సంక్షేమ పథకాలు, ఉద్యోగ నియామకాల్లో దివ్యాంగులకు సముచిత ప్రాధాన్యత దక్కేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. దివ్యాంగులకు ఉద్దేశించిన పథకాలు, వారి హక్కుల గురించి విరివిగా ప్రచారం చేసేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఆయా శాఖల్లో ఖాళీల భర్తీ కోసం చేపట్టే ఉద్యోగ నియామకాల్లోనూ దివ్యాంగులకు అవకాశం కల్పించేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ వెలువరించాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు చేసిన అభ్యర్థనపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. త్వరితగతిన సదరం సర్టిఫికెట్ల జారీ కోసం స్లాట్ల సంఖ్యను పెంచుతామన్నారు. దివ్యాంగులు ఎంతమాత్రం అధైర్య పడవద్దని, ప్రభుత్వ యంత్రాంగం వారికి వెన్నుదన్నుగా ఉంటుందని కలెక్టర్ భరోసా కల్పించారు.

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ, దివ్యాంగులకు అండగా ఉంటానని అన్నారు. వారికి మౌలిక వసతులు, విద్య, వైద్య సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరారు. దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా, ప్రతిఒక్కరు వారికి చేయూతగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు బహూకరించారు. అలాగే దివ్యాంగులకు సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సత్కరించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలపించిన గేయాలు ఆహుతులను అలరింపజేశాయి. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు సూదం లక్ష్మి, డీఆర్డీఓ చందర్, డీడబ్ల్యూఓ రసూల్ బీ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు, అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

స్కూల్ ఆవరణలో వైన్స్

- విద్యార్థులకు ఇబ్బందులు..
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్‌శాఖ



స్కూల్ ఎదురుగా ఉన్న వైన్స్

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇటీవల వైన్స్ ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అసౌకర్యానికి గురవుతున్నారు. చదువుకునే బడి సమీపంలో శాంతియుత వాతావరణం ఉండాల్సిన స్థలంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేశారని, అందిన కాడికి దోచుకునే అధికారులు పర్మిషన్లు జారీ చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గాంధారి చర్మల్ రోడ్లో మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో ఇటు పాఠశాల విద్యార్థులకు అటు కళాశాలకు వెళ్లే విద్యార్థులకు తాసిల్దార్, ఎంపీడీవో, ఐకెపి, గురుకుల పాఠశాల, వ్యవసాయశాఖ, అధికారు లకు అయ్యప్ప స్వామి దేవాలయానికి వెళ్లే భక్తులకు అసౌకర్యంగా మారింది.

అవేమీ పట్టనట్లుగా మద్యం దుకాణం ఏర్పాటు చేయడం ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనబడుతుంది. పాఠశాల సమీపంలో చదువుకునే పిల్లలు, కళాశాల విద్యార్థులు ఉండడంతో ఈ రోడ్డు ఎప్పటికప్పుడు రద్దీగా ఉంటుంది. అలాంటి ప్రదేశంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో సమీపంలోనే పాఠశాల పక్కనే ఉన్న మద్యం మత్తులో మద్యం ప్రియులు రోడ్డుపై తాగి చిందులేస్తున్నారు. అధికారులకు అవేమీ కనబడినట్టు లేవు, నిబంధనలను పట్టించు కోకపోవడంతో అధికారులకు మామూలు అంది ఉండవచ్చని ఆ నోట ఈ నోట జోరుగా ప్రచారం జరుగుతుంది. ఏదేమైనప్పటికీ మద్యం దుకాణంతో అటు ప్రజలకు, అటు పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ అధికారులకు భక్తులకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మద్యం దుకాణాన్ని మరోచోటికి తరలించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించండి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు తమకు న్యాయం చేయాలని కోరుతూ ఉపాధ్యాయులు మంగళవారం నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావును ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎమ్మెల్యే గా ఎన్నికైన మదన్మోహన్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు, 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, వారిని స్థానికత ఆధారంగా స్వస్థలాలకు పంపించాలని కోరారు, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు, సీఎం దష్టి కి తీసుకెళ్లి సమస్య పరిష్కరనికి కషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రాజేష్, రవి, రాజగంగామణి, రాజమణి, మానస, సుప్రియ, మౌనిక, నిరోష, నాగ రాణి, మణి గంగా తదితరులు ఉన్నారు.

బ్యాంకులో 'భాష' సమస్య

- తెలుగువచ్చిన వారు లేక.. ఖాతాదారులకు ఇక్కట్లు



భిక్కనూర్‌లోని కెనెరా బ్యాంక్

నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణంలోని కెనరా బ్యాంక్, ఎస్‌బీఐ బ్యాంకులో పనిచేసే బ్యాంకుల్లో 'భాష' సమస్య నెలకొంది. బదిలీపై ఇక్కడ డ్యూటీ చేస్తున్న అధికారులకు తెలుగు రాకపోవడంతో హిందీలోనే మాట్లాడుతున్నారు. అయితే స్థానికంగా ఖాతాదారుల్లో పలువురికి హిందీరాకపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. దీంతో మరొకరి ద్వారా విషయం అటు అధికారులకు, ఇటు ఖాతాదారులకు తెలియజేస్తూ లావాదేవీలు కొనసాగిస్తున్నారు. అయితే నిత్యం ఇదే తంతు కొనసాగుతుండటంతో తమ పనులు సక్రమంగా చేయించుకోలేకపోతున్నామని ఖాతాదారులు వాపోతున్నారు. తెలుగు వచ్చిన అధికారులకు కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.

బ్యాంకులో బయటి వ్యక్తి విధులు

బ్యాంకులో బ్యాంకు ఉద్యోగులు మాత్రమే అధికారుల కుర్చీలో కూర్చుని విధులు నిర్వహించాలి. కానీ భిక్కనూరు పట్టణంలోని కెనరా బ్యాంకులో బయట వ్యక్తి బ్యాంక్ సిబ్బంది కుర్చీలో కూర్చుని యథేచ్ఛగా విధులు నిర్వర్తించడంపై ఖాతాదారులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు బయట వ్యక్తులను బ్యాంకులో విధులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవలని కోరుతున్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సిరికొండ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధారణ గురుకుల విద్యాసంస్థల్లో 2024 -2025 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల తల్లిదండ్రుల నిజామాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు నక్క రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు బాలురు, బాలికలు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం లక్ష యాభై వేలలోపు, పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం రెండు లక్షల లోపు ఉండాలని తెలిపారు. కన్వర్టెడ్ క్రిస్టియన్ ఎస్సీ విద్యార్థుల వయస్సు 9 సంవత్సరాలు నిండి 13 సంవత్సరాల లోపు ఉండాలని, ఓసి, బీసీ విద్యార్థుల వయసు 9 సంవత్సరాలు నిండి 11 సంవత్సరాలు లోపు ఉండాలని పేర్కొన్నారు. స్థానికత ఆయా విద్యాసంస్థల రిజర్వేషన్ ప్రతిపాదికన ప్రవేశాలు జరుగుతాయని తెలిపారు ప్రవేశపరీక్ష ఎంపిక చేసిన కేంద్రాల్లో రాష్ట్రవ్యాప్తంగా 11-02-2024 న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని పేర్కొన్నారు. దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా తేదీ 18-12-2023 నుండి తేదీ 06-01-2023 వరకు వెబ్ సైట్ ద్వారా కానీ దగ్గరలోని మీ సేవ కేంద్రాల్లో కానీ ప్రవేశ రుసుము వంద చెల్లించి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. http:/tgcet.cgg.gov.in , www.tswreis.ac.in, http:tgtwgurukulam.telangana.gov.in విద్యార్థుల తల్లిదండ్రులు తమ సమీపంలోగల ఏదైనా గురుకుల పాఠశాల ను సందర్శించి ఇతర వివరాలను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

సురక్షిత ప్రాంతంలో ఇండ్లు నిర్మించి ఇవ్వండి..

- రూరల్ ఎమ్మెల్యేకు పేదల తరపున సీపీఐ(ఎం) వినతి



ఎమ్మెల్యేకు పూల బొకె అందజేస్తున్న నాయకులు, ప్రజలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు భూ పోరాటం చేసి 2007 నుంచి పాంగ్ర గ్రామపంచాయతీ పరిధిలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని, పకృతి వైపరీత్యాలు ఎదురైనప్పుడు అక్కడ ఉండలేని పరిస్థితి నెలకొంటుందని, కావున పేదలకు సురక్షిత ప్రాంతంలో స్థిరనివాసం నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దివెంకట్‌రాములు కోరారు. మంగళవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నవంబర్ 28న ఆకస్మిక గాలివానతో సుందర కాలనీలో ఉన్న 30 ఇండ్లు కూలిపోయాయన్నారు. కాలనీవాసులు నేటికీ ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితి ఏర్పడిందని, గతం నుంచి కూడా రెండు వైపులా వాగు ఉండడం వల్ల ప్రతి వర్షాకాలం మునిగిపోతున్నాయని తెలిపారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భూ పోరాటం చేసి 2007 నుంచి స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. అప్పటి ప్రభుత్వం గుర్తించి వారికి పాంగ్ర గ్రామపంచాయతిలో నివాస హక్కును కల్పించి ఇంటి నెంబర్లు వేశారని తెలిపారు. మిషన్ భగీరథ నీటిని అందించి కరెంటు సౌకర్యం కల్పించారని అన్నారు. మున్సిపాలిటీలో చేర్చిన తర్వాత మున్సిపాలిటీ ఇంటి నెంబర్ కేటాయించారని, పన్నులు కూడా కడుతున్నారన్నారు. కానీ ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనప్పుడు అధికారులు, రాజకీయ నాయకులు సందర్శించి సురక్షిత ప్రాంతంలో పక్కా ఇండ్లు ఇస్తామని హామీలు ఇచ్చారని తెలిపారు. నాల్గవ పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో ఉన్న పాంగ్ర పరిధిలో గల 441, 442, 443 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమికి తరలిస్తామని హామీ ఇచ్చారని, దాన్ని అమలు చేయాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి పేదలను నాలుగవ టౌన్ వెనుకకు మార్చాలని కలెక్టర్‌కు నివేదిస్తా అని తెలిపారు. దీంతో కాలనీవాసులు, సీపీఐ(ఎం) నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ నగర కార్యదర్శి పెద్దసూరి, సుందరయ్య కాలనీ కార్యదర్శి అహ్మద్, జులేఖ, నరేష్, భరత్, శ్యామల, గంగ, తదితరులు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలి

- కలెక్టర్ జితేష్ వి పాటిల్



మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

రాజకీయ పార్టీలు తప్పనిసరిగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలు మూడు కిలోమీటర్ల దూరం ఉన్న గ్రామాల్లో కొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేశామన్నారు. కొన్నిచోట్ల ఒకే చోట మూడు పోలింగ్ కేంద్రాలు ఉండటం వల్ల ఓటర్లు ఇబ్బంది పడినట్లు సాధారణ ఎన్నికల్లో తమ దష్టికి వచ్చిందని తెలిపారు. వాటిని పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీ భవనాల్లోకి మార్చే విధంగా ప్రతిపాదనలు తయారు చేసినట్లు చెప్పారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు, ప్రజలు ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఫారం-8 ద్వారా బూత్ లెవెల్ అధికారికి ఫిర్యాదు చేయాలని సూచించారు. మతిచెందిన వ్యక్తుల పేర్లు ఓటర్ జాబితాలో ఉంటే, వారి కుటుంబ సభ్యులకు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకొని వాటిని తొలగించాలని చెప్పారు. రెండు చోట్ల ఒక వ్యక్తికి ఓటు ఉంటే వాటిలో ఒక దానిని తొలగించుకునే విధంగా చూడాలన్నారు. నియోజకవర్గాల వారీగా మార్పులు చేయవలసిన పోలింగ్ కేంద్రాలపై చర్చించారు. జనవరి 6 న డ్రాఫ్ట్ రోల్ పబ్లిష్ అవుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు జాబితాలో ఎలాంటి తప్పులు ఉన్న తమ దష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. వలస వెళ్లిన ఓటర్ల వివరాలు సేకరిస్తామన్నారు. వారి ఓట్లు ఒకే చోట ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగమ అధికారులు అనిల్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు నరేందర్, కాసీం అలీ, బాలరాజు పాల్గొన్నారు.

రెగ్యూలరైజ్ చేయరూ..

- డిగ్రీ లెక్చరర్ల వేడుకోలు



నవతెలంగాణ-కంఠేశ్వర్

అన్ని అర్హతలు కలిగినా రెగ్యులరైజ్ కాకుండా మిగిలిపోయిన తమను కనికరించాలని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల లెక్చరర్లు సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా 2014 జూలై 3వ తేదీ నోటిఫికేషన్ ద్వారా నియమకమైన తమ సర్వీసును క్రమబద్ధీకరణ చేయకుండా 10 సంవత్సరాల నుంచి నిర్లక్ష్యం చేయడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తంచేశారు. సంఘం రాష్ట్ర నాయకుడు గంగాధర్ నిజామాబాద్ పర్యటనలో తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసి ఆయన ద్వారా సీఎంకు వినతిపత్రాన్ని పంపారు. రెగ్యులరైజ్ ప్రక్రియలో సాంకేతిక కారణాన్ని బూచిగా చూపి గత ప్రభుత్వం తమకు అన్యాయం చేసిందని గంగాధర్ కోదండరాం దృష్టికి తీసుకువెళ్లారు.. అన్ని అర్హతలున్న తమను రెగ్యులరైజ్ చేయడం వల్ల ప్రభుత్వం మీద చిల్లిగవ్వ కూడా ఆర్థిక భారం పడదని కోదండరామ్‌కు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కోదండరాం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.. సానుకూలంగా స్పందించిన కోదండరాంకు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మట్టయ్య యాదవ్,రాష్ట్ర నాయకులు నాగార్జున, రామచందర్, నర్సింహ, జగదీశ్వరయ్య, ప్రభాకర్, శ్రీనివాస్ రావు, వెంకటయ్య ఙకతజ్ఞతలు చెప్పారు.

అవిశ్వాస తీర్మానానికి ముహూర్తం ఫిక్స్

- జనవరి 4న కౌన్సిలర్లు సిద్ధంగా ఉండాలి : కలెక్టర్



నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్‌పైన పెట్టిన అవిశ్వాస తీర్మానానికి ఆమోదం లభించింది. జనవరి 4న ఉదయం 11 గంటలకు జరిగే మున్సిపల్ సమావేశానికి కౌన్సిలర్లు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు 36 మందికి నోటీసులు జారీ చేశారు. అదే రోజున చైర్ పర్సన్ బలనిరూపణ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత చైర్ పర్సన్ పండిత్ వినీతపై సొంత పార్టీకి చెందిన 24 మంది కౌన్సిలర్స్ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు అనుమతి ఇవ్వాలని తాజాగా కలెక్టర్ ను కలిశారు. కలెక్టర్ ఆమోదం తెలపడంతో ఆర్మూర్ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఇప్పటికే కౌన్సిలర్స్ గ్రూపులుగా విడిపోయారు. ఈ అవకాశాన్ని వాడుకొని పదవి దక్కించుకోవాలని బిఆర్ ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ కు 29, బీజేపీ 5, కాంగ్రెస్, ఎంఐఎంకు ఒక్కొక్కరు చొప్పున కౌన్సిలర్స్ ఉన్నారు.

పక్కా ప్లాన్ ప్రకారమే ఆరు హత్యలు

- కేసును ఛేదించిన పోలీసులు..
- ఐదుగురు నిందితుల అరెస్టు



కామారెడ్డిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆరుగురు కుటుంబీలకు హత్యకేసును పోలీసులు ఛేదించారు. పక్కా ప్లాన్ ప్రకారమే నిందితుడు కుటుంబీకులను వరుసగా హత్య చేసినట్టు తెలిపారు. మొత్తం ఐదుగురిని అరెస్ట్ ఏసిన పోలీసులు.. నిందితులను రిమాండ్‌కు తరలించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ సింధూశర్మ వివరాలు వెల్లడించారు. గాంధారి ఎక్స్‌రోడ్డు వద్ద ఈ హత్యకు పాల్పడిన మేడిద ప్రశాంత్‌తో పాటు గుగులోతు విష్ణు, బానోతు వంశీలను, బాయ్ జువైలైన్ (మైనర్), వడ్డమ్మను మంగళవారం ఉదయం 4:30 గంటలకు పోలీసులు అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

వివరాలు మెయిన్‌లో..

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పెన్షనర్లకు సమన్యాయం దక్కాలి

- పెన్షనర్‌లు భారం అనుకునే రోజులు పోవాలి
- ప్రొఫెసర్ కోదండరాం



మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరామ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

పెన్షన్ అనేది ఉద్యోగుల ప్రాథమిక హక్కు అని, కొట్లాది తెచ్చుకున్న తెలంగాణలో పెన్షనర్‌లకు సమన్యాయం దక్కాలని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. జాతీయ పెన్షన్ దారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో మంగళవరం పెన్షన్ దారుల సమావేశం నిర్వహించారు. ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై పెన్షనర్లను ఉద్దేశించి మాట్లాడారు.

వివరాలు మెయిన్‌లో..

గర్భిణీకి ఓ నెగిటివ్ రక్తం అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ కేంద్రానికి చెందిన స్వప్న (20) గర్భిణీ స్త్రీ అనిమీయ వ్యాధితో బాధపడుతుండడంతో వారికి కావలసిన ఓ నెగటివ్ రక్తం లభించలేదు. కావలసిన రక్తాన్ని పరిదీపేట్ గ్రామానికి చెందిన అనిల్ రెడ్డి స్పందించి 3వ సారి రక్తాన్ని జిల్లా కేంద్రంలోని కేబీసీ రక్తనిధి కేంద్రంలో అందజేసినట్టు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు. రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడమే కాకుండా రక్తదాతలు వారి ప్రాణాలను

కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ


పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్
మండలంలోని మగ్గిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తౌడుశెట్టి శ్రీనివాస్‌రి పెద్దనాన్న తౌడు శెట్టి భూమన్న ఇటీవలే మరణించారు. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, మాజీ నిజాంసాగర్ కెనాల్ ఛైర్మెన్ యల్లా సాయిరెడ్డి మంగళవారం పరామర్శించారు. కార్యక్రమంలో మంథని శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న రెడ్డి, ప్రవీణ్, సునీల్, దేవేందర్, నాగరాజు, అశోక్, చిన్నయ్య భోజన్న, రాజు, సోమ్ దేవన్న, గొల్ల ఎర్రన్న, సంతోష్, శ్రీనివాస్, రూపేష్, రాజేశ్వర్, అశోక్ మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి


పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

నవతెలంగాణ-ధర్పల్లి
పంట నమోదు ప్రక్రియలో భాగంగా మంగళవారం మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా అయన మండలంలోని హొన్నాజీపేట్, ధర్పల్లి గ్రామాల్లో పంటలను సందర్శించారు. రైతులతో మాట్లాడి పంటల వివరాలను సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సహాయక సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ

- తహసీల్దార్‌కు వినతి


రోడ్డుపై బైఠాయించిన ఆటో డ్రైవర్లు

నవతెలంగాణ-నవీపేట్
ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని తాహసిల్దార్ ధన్వాల్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు ఫకీర మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఆటోలకు గిరాకీ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని, వెంటనే తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆటోలపై ఉన్న ఫైనాన్స్‌లను వెంటనే మాఫీ చేయాలని, అలాగే నెలకు 20 వేల రూపాయలను ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు గోపి, వీరేందర్, అర్జున్, యూనిస్, సాయిలు, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రోటోకాల్‌ను పాటించాలి

- జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు
- జడ్పీస్థాయి సంఘ సమావేశం


మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్‌రావు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ
ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ప్రోటోకాల్‌ను పాటించాలని జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. జెడ్పిలో స్థాయి సంఘ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ రజిత ఎల్లయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన స్థాయి సంఘ సమావేశంలో వ్యవసాయం ఎక్స్ ఆఫీషియోగా పాల్గొన్న జెడ్పి చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు హాజరై జెడ్పీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖల పనుల ప్రగతిపై సంబంధిత అధికారులను జెడ్పి చైర్మన్ విఠల్ రావు అడిగి తెలుసుకున్నారు. పంటలపై రైతులకు ఏఇఓల ద్వారా అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖఅధికారికి ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అందరికీ అందేవిధంగా కృషిచేయాలని, ఎక్కడా అవకతవకలు జరుగకుండా చూడాలని అన్నారు. గ్రామ పంచాయతీల్లో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పరిశుభ్రతను పాటించాలని, మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత గ్రామ పంచాయతీలు తీసుకోవాలని డీఎల్పిఓ ఆదేశించారు. ఇసుక క్వారీలని ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని, అక్రమ రవాణా జరుగ కుండా చూసుకోవాలని మైన్స్ శాఖా అధికారికి ఆదేశించారు. కార్యక్రమంలో సీఈఓ గోవింద్, డిఆర్డిఏ పిడి చందర్ నాయక్, వ్యవసాయ శాఖ, ఫారెస్ట్, ఉద్యానవన శాఖ, వెటర్నరీ శాఖ, విద్యుత్ శాఖ, జిల్లా పంచాయతీ, మైన్స్, సహకార, ఆర్టీసీ శాఖల అధికారులు, జెడ్పిటిసి సభ్యులు సిరికొండ మాన్సింగ్, జడ్పీటీసీ సభ్యులు నిజామాబాద్ సుమలత, కో-ఆప్షన్ సభ్యులు మోయిజ్ పాల్గొన్నారు.

ఉద్యమంలో పనిచేసిన
కళాకారులను ఆదుకుందాం

- ప్రొఫెసర్ కోదండ రాం


వినతిపత్రం అందజేస్తున్న కళాకారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
నిజామాబాద్ జిల్లాలో ఉద్యమంలో పనిచేసిన కళాకారులను ఆదుకుంటామని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మంగళవారం న్యూ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన నేషనల్ పెన్షనర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ ఉద్యమ ప్రముఖ కళాకారులు నేర్నాల కిషోర్ విచ్చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో ధూమ్ దాంలలో కష్టపడి పని చేసిన నిజామాబాద్ జిల్లాలోని కళాకారులకు న్యాయం చేసి ఉద్యోగాలు కల్పించాలని ప్రొఫెసర్ కోదండరాంకు తెలంగాణ ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షులు అష్ట గంగాధర్, ప్రధాన కార్యదర్శి కర్క రమేష్ అధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కుటుంబాలకు దూరం అయ్యి, ఎన్నో త్యాగాలు చేసి గ్రామ గ్రామాన అవగాహన కల్పించిన అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కొంతమందికి కళ సారథి ద్వారా ఉద్యోగాలు ఇచ్చి, అర్హులైన మరికొందరిని విస్మరించడం ద్వారా వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వ్యక్తిగతంగా సొంత పనులు వదిలిపెట్టి, ఉద్యోగాలు వదిలి పెట్టి పాటలు పాడిన కళాకారులు ఇప్పుడు కూటికి లేక కూలి నాలి, చేసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు కర్క రమేష్, బి నవీన్, చిట్టిబాబు, గోదావరి, మహేందర్, ఆంజనేయులు, స్రవంతి, నరేష్, సాయి బాబు, విజయ్, డప్పు సంతోష్, కలిగోట మహేష్, గంగాధర్, దత్తా రాం, సింధుజ, రాజేష్, సంజీవ్, మహేష్ రెడ్డి, సద్గురు, లింగపురం సాగర్, మోర్తాడ్ రవి కళాకారులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఫర్నీచర్ వితరణ



ఫర్నీచర్ అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్
రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని కుకునుర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకి రోటరీ అధ్యక్షులు పట్వారి గోపికృష్ణ కుర్చీలు, టేబుల్స్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పట్వారి గోపికృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పాఠశాలకు గానీ, చదివే విద్యార్థులకు మా వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చరణ్ వారి సేవలు స్ఫూర్తిదాయకమని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పట్వారి తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ, రోటరీ మాజీ అధ్యక్షులు చరణ్ రెడ్డి రాజ్ కుమార్ అగర్వాల్, మంచిర్యాల సురేష్ కుమార్ ,గోనె దామోదర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-ఆర్మూర్
పట్టణంలోని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ డిపార్ట్మెంట్ ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్షత్రియ కళాశాలల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్ విచ్చేసి మాట్లాడారు. పీజీ చదువుతున్న విద్యార్థులు కష్టపడి తమ లక్ష్యాలను సాధించుకోవాలని, కాలానుగుణంగా వస్తున్న సాంకేతిక మార్పులను గమనిస్తూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. మహిళలు కూడా అన్నిరంగాల్లో రాణిస్తేనే భారత్ 2047 నాటికీ అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత్ భారత్) మారుతుందని అన్నారు. ప్రస్తుతం భారత్ 5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మారడానికి సిద్ధంగా ఉందన్నారు. అన్ని రంగాల్లో యువకులు తమ శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా పనిచేయాలని నైరాశ్యాన్ని, నకారాత్మక భావాలను విడిచిపెట్టి ధైర్యంగా ముందుకెళ్లాలని అభిలషించారు. విద్యార్థులు కేవలం వివాహం కారణంగా విద్య ఉద్యోగాలను త్యాగం చేయవద్దని, వివాహమైన తర్వాత కూడా చదువులు కొనసాగించాలని, ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. నూతన విద్యా విధానం ద్వారా తిరిగి భారత సనాతన మూలాలను తిరిగి కొనసాగిస్తూ, భరతమాత సేవలో భారత్‌ను విశ్వ గురువుగా నిలిపేందుకు కోసం విద్యార్థులు కృషి చేయాలని కోరారు. ప్రిన్సిపల్ ఆర్కే పాండే మాట్లాడుతూ విద్యార్థులకు హాజరు అత్యవసరమని ప్రతిరోజు తరగతులకు హాజరవడం ద్వారా కొత్త కొత్త కాన్సెప్ట్ నేర్చుకుంటారని తద్వారా వారు నిత్యజీవితంలో మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు కోసం ఉపయోగపడతారని అన్నారు. తరగతి గదిలో పూర్తిస్థాయి విద్యార్థులు ఉన్నప్పుడే టీచర్స్ కు పాఠాలు చెప్పాలనే ఆసక్తి పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు గ్రూపులుగా లైవ్ ప్రాజెక్ట్ చేయాలని, సమస్యల పట్ల లోతైన పరిశీలనాత్మక దృక్పథాన్ని అలవర్చుకోవాలని అభిలాషించారు. హెచ్ ఓ డి డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు రెగ్యులర్‌గా క్లాస్‌లకు హాజరు కావడం వల్ల నైపుణ్యం పెరుగుతుందని, ప్రతినిత్యం విద్యార్థులు క్లాస్‌లో టీచర్లకు ఛాలెంజ్ ఉండేవిధంగా తరగతులకు ముందే ప్రిపేర్ అయ్యి రావాలని అన్నారు. తద్వారా బోధన మరింత సమర్ధవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎంబీఏ డిపార్ట్మెంట్ టీచర్స్ పాశం సుధాకర్, ప్రతిమ, భరత్, అనూష, ఇతర విభాగాల అధిపతులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల నృత్యాలు నాటకాలను ప్రదర్శించారు.

ఉపాధి పనులపై గ్రామసభ


గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
మండలంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం సర్పంచ్ సక్కారం అశోక్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ఉపాధి హామీలో చేపట్టాల్సిన కొత్త పనుల గుర్తింపు కోసం ఈ గ్రామ సభను నిర్వహించారు. గ్రామసభలో చర్చించి ఉపాధి హామీ పథకంలో భాగంగా కాలువలు తీయుట, పొలాల మధ్యలో పిల్ల కాలువలు, తారు రోడ్ల నిర్మాణం పనులు చేపట్టాలని ప్రజల ఆమోదం మేరకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియో గం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ విక్రమ్, ఏఎన్ఎం విజయ, వార్డు సభ్యులు నీలిమ శారద, గిరిజ, సాగర్, పోషన్న, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, నాయకులు రమేష్, నారాయణ ,బాసెట్టి గంగాధర్, గండోరు, రేషన్ డీలర్లు నవీన్, ముత్తెన్న, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఉపాధి హామీ మెట్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థను ఆదుకోవాలి



మాట్లాడుతున్న విద్యుత్‌శాఖ అధికారి

నవతెలంగాణ-మోపాల్
సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థను ఆదుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులు అన్నారు. మండలంలోని మంచిప్ప గ్రామంలో మంగళవారం మండల్ ఏఈ బాబా శ్రీనివాస్, డిఈ ఉత్తమ్ జాడే మోపాల్‌లో విద్యుత్ బిల్లులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ బాబా శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యుత్ రంగం ఆర్థికంగా నష్టాల్లో ఉంది కాబట్టి ప్రజలందరూ సహకరించి విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించి విద్యుత్ సంస్థను కాపాడాలని కోరారు. సకాలంలో చెల్లించడం ద్వారా సంస్థ ఆర్థిక పురోభివృద్ధి జరుగుతుందని, ఇది మన అందరి సంస్థ అని, దీనిని కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన తెలిపారు.

ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించిన ఎంఈవో



పాఠశాలను సందర్శించిన ఎంఈవో బట్టు రాజేశ్వర్

నవతెలంగాణ-బాల్కొండ
మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతం తదితర వివరాలను ఎస్జిటి నిసార్ హైమద్ ను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థుల కోసం పాఠశాలలో బాత్రూంల నిర్మాణం త్వరలో చేపట్టే విధంగా అధికారులతో సంప్రదింపులు చేస్తామని ఎంఈఓ అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఫయాజ్ అలీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కేశాపూర్ నర్సరీ పరిశీలన

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్
కేశాపూర్ గ్రామంలోని నర్సరీని ఎంపిడిఓ మల్లేష్ మంగళవారం సందర్శించి ప్లాంటేషన్ పరిశీలించారు. మొక్కల పెంపకంలో జాగ్రత్తలపై పలు సూచనలిచ్చారు. గ్రామపంచాయతీ టాక్స్ కూడా వసూలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



21 నుంచి ధ్యాన మహా యాగను
విజయవంతం చేయండి

- పీఎస్ఎస్ఎం



నవతెలంగాణ-ఆర్మూర్
ఈ నెల 21 నుండి 31 వరకు కడ్తాల్లో జరిగే ధ్యాన మహా యాగానికి వేలాదిగా తరలి రావాలని పిఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షులు సాయి కృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. విశ్వశాంతి కోసం లోకకళ్యాణార్థం, సమాజ హితం కోసం రంగారెడ్డి జిల్లా మహేశ్వర మహా పిరమిడ్, పత్రీజీ శక్తి స్థల్ కడ్తాల్‌లో జరిగే పత్రీజీ ధ్యానమహా యాగం-2 కార్యక్రమానికి జిల్లా నుండి వేలాదిగా తరలి రావాలని తెలిపారు.
జిల్లాలోని బోధన్‌లోగల శక్కర్ నగర్ జన్మించిన జగద్గురువు బ్రహ్మర్షి పితామహ సుభాష్ పత్రీజీ ప్రపంచానికి ధ్యానాన్ని, జ్ఞానాన్ని అందించిన గొప్ప వ్యక్తి వ్యక్తి అని అన్నారు. పాల్గొనేవారందరికీ ఉచిత భోజనం, ఉచిత సదుపాయం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రారంభ వేడుకలకు శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజక బాలయోగి శ్రీరాములు మహారాజు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ధ్యానం, ఆత్మ జ్ఞానం, సంగీత ఆధ్యాత్మిక ప్రవచనాలు ఉంటాయని పేర్కొన్నారు.

ఓటర్ లిస్టును బహిర్గతం చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
రానున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల దృష్ట్యా ఓటర్ లిస్టును బహిర్గత పరిచి ఎంపీడీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఇన్ వార్డ్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు గ్రామీణ స్థాయిలో జరిగే వార్డు సభ్యుల, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ లిస్టును బహిర్గతపరచి అన్ని రాజకీయ పార్టీలకు ఓటర్ లిస్టు ఇవ్వడంతో పాటు, స్వతంత్రంగా పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థుల, వార్డు సభ్యుల కోసం, ఓటర్ల కోసం ఓటర్ లిస్టును ఎంపీడీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని కలెక్టంను కోరారు. గత నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ లిస్టులో పేర్లు లేకపోవడంతో కొద్ది మంది ఓటు వేయలేకపోయారని, అందుకోసం ముందే ఓటర్ లిస్ట్‌ను బహిరంగపరచాలని అన్నారు.

నేడు మండల అధికారులతో సమావేశం

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్
అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం మండల అధికారులు, పంచాయతీ సెక్రెటరీ, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం ఉటుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందరూ హాజరు కావాలని పేర్కొన్నారు.
వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర ఈనెల 28 నుండి వచ్చే సంవత్సరం జనవరి ఏడో తేదీ వరకు ఉంటుందని పేర్కొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ
బోధన్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల శాసనసభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేలను జిల్లా పాలనాధికారి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. కలెక్టర్ తో భేటీ సందర్భంగా తమతమ నియోజకవర్గాలలో నెలకొని ఉన్న ఆయా అంశాలపై ఎమ్మెల్యేలు చర్చించారు.

భూ కబ్జాలపై విచారణ జరిపించాలి : బీఎల్‌ఎఫ్

నవతెలంగాణ-ఆర్మూర్
డివిజన్‌లో జరిగిన భూ కబ్జాలపై విచారణ జరపాలని బిఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్మూర్ రెవెన్యూ డివిజన్‌లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కబ్జాలపై విచారణ జరిపి ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాక్లూర్, నందిపేట్, ఆర్మూర్, జక్రాన్ పల్లి, ధర్పల్లి, సిరికొండ మండలాల పరిధిలో వేలాది ఎకరాలు కబ్జాలకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని మాక్లూర్ మండలం మాదాపూర్ గుట్టలను అక్రమంగా తవ్వి రాళ్ళు, మొరం దందా, ఫారెస్ట్, ప్రభుత్వ అసైన్డ్ భూములను, అక్రమ కబ్జాలకు పాల్పడి వందల కోట్ల రూపాయల ప్రభుత్వ ఖజానాకు నష్టం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోని కబ్జా భూముల స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

మహిళల బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-ఆర్మూర్
ఈనెల 23 నుండి 25 వరకు హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ గ్రౌండ్స్ సికింద్రాబాద్‌లో జరిగే 69వ రాష్ట్రస్థాయి పురుషుల మహిళ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ఎంపికైన జిల్లా మహిళ జట్టుకు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం శిక్షణ శిబిరాన్ని మంగళవారం ప్రారంభించినట్టు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి శ్యామ్ తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రిన్సిపల్ భువనేశ్వరి, ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్, వైస్ ప్రిన్సిపల్ స్పందన, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, భాగ్య, ఉపాధ్యాయులు అపర్ణ, భవాని పాల్గొని శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని క్రీడాకారులకు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన ఇసుక వేలం



నవతెలంగాణ-భీమ్గల్
జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్ అధికారులు ఖథ్గాం గ్రామ శివారులో గోపన్‌పల్లి గుట్టల్లో సోమవారం సీజ్ చేసిన 24 ఇసుక డంపులను మంగళవారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిబాబా వేలం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన హాజీ బాబ్రాజ్ రూ.14,700 వేలంపాడి ఇసుక డంపులను వేలంలో దక్కించుకున్నారు. వేలంలో వచ్చిన డబ్బులు వాల్టా చట్టం ప్రకారం ట్రెజరీలో జమ చేయడం జరుగుతుందని పూర్తి నివేదికలు తయారుచేసి తహసిల్దార్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు పంపనున్నట్లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిబాబా తెలిపారు. ఈ వేలంలో రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

బోధన్ ఆస్పత్రిలో కు.ని. ఆపరేషన్లు



నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుదర్శనం ఆధ్వర్యంలో 7మంది పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురుషులకు ఎలాంటి కోతలు, కుట్లు లేకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసినట్టు తెలిపారు. వారు ఎప్పటిలాగే 2 గంటల అనంతరం వారి పనులు చేసుకునే అవకాశం ఉంటుందని, కావున కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు మహిళలకే కాకుండా పురుషులు కూడా చేసుకోవాలని సూచించారు. ఆయనతోపాటు ఉపవైద్యాధికారి డాక్టర్ విద్య, వైద్య సిబ్బంది రవి, నిర్మల, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన బాల్‌రెడ్డి మరణించడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి తక్షణ సహాయార్థం అంత్యక్రియలకు రూ.5000 ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ధర్మయ్య, లింగారెడ్డి, ఉపసర్పంచ్ నర్సింలు, సింగిల్ విండో డైరెక్టర్ భూమయ్య, సుధాకర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం చేస్తున్న భీమ్‌రెడ్డి

పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

- సిడిపిఓ జానకి
- అంగన్వాడీ ఆయాలకు అవగాహన

నవతెలంగాణ-రెంజల్



మాట్లాడుతున్న జానకి

ఆయాలు అంగన్వాడీ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చిన్నారుల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిడిపిఓ జానకి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నాలుగో అంగన్వాడి కేంద్రంలో ఆయాలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. చిన్నారులకు అందించే ఆహారాన్ని పరిశుభ్రమైన నీటితో కడిగి వారికి అందించాలని ఆమె ఆదేశించారు. చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు ప్రతిరోజు గుడ్డు అందించాలని, అలాగే వారికి చదువుతోపాటు ఆటలను ఆడించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ట్రీగార్డెన్‌లు ఏర్పాటు చేసి దానిలో స్వచ్ఛమైన ఆకుకూరలు, కాయగూరలను పండించాలని, ఎలాంటి రసాయన ఎరువులు లేకుండా సేంద్రియ ఎరువులతో కూరగాయలను పండించాలని ఆమెసూచించారు. గర్భిణీ, బాలింతలకు సైతం అవగాహన కల్పించాలని వారు సూచించారు. ఆమె వెంట ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీలరాణి, మండల పరిధిలోని ఆయాలు పాల్గొన్నారు.

కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటా

- కాంగ్రెస్ పార్టీ అంటేనే.. ప్రజలది..
- విజయోత్సవ బహిరంగసభలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

నవతెలంగాణ-మద్నూర్

కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను తాను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు కార్యకర్తలకు, నాయకులకు హామీనిచ్చారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జుక్కల్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తోట లక్ష్మికాంతారావును ప్రజలు గెలిపించగా ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. మద్నూర్ మండల కేంద్రంలో టపాకాయలు కాలుస్తూ కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, గాంధీచౌక్, ముఖ్య ప్రాంతాల గుండా విజయోత్సవ ర్యాలీని చేపట్టారు. అనంతరం మండల కేంద్రంలోని మైథిలి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విజయోత్సవ బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 'కార్యకర్తలారా.. మీరంతా కష్టపడ్డారు. నన్ను గెలిపించారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను నా గుండెల్లో పెట్టుకుంటా. మీ రుణం తీర్చుకుంటా. మీకు ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకుంటా.' అని హామీనిచ్చారు. ప్రజలు హనుమంతు షిండేను నమ్ముకుని మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజా సమస్యలు పట్టించుకోకుండా జుక్కల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచకుండా భ్రష్టు పట్టించారని తెలిపారు. వెనుకబడ్డ జుక్కల్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీనిచ్చారు. విజయోత్సవ బహిరంగసభలో గ్రామాల వారిగా నాయకులు, కార్యకర్తలు నూతన ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిచ్కుంద మల్లికార్జున అప్ప, పార్టీ సీనియర్ నాయకులు, మేనూరు సర్పంచ్ విట్టల్ గురూజీ, మద్నూర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు జి.సాహెబ్ రావు, డోంగ్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగారం పటేల్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రామ్‌పటేల్, మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, కొడిచర గ్రామ ఎంపీటీసీ కుమారుడు సంజయ్, దరాస్ సాయిలు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గజానన్ పటేల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

విద్యాసాగర్ ఉద్యోగుల సంఘానికే ప్రతినిధి



మాట్లాడుతున్న దప్పుల చంద్రయ్య

నవతెలంగాణ-బోధన్

టీఎమ్ఆర్పీఎస్ రాష్ట్ర నాయకులుగా, కోర్ కమిటీ సభ్యులుగా ఉన్న మంధుగుల విద్యాసాగర్ మాదిగ ఉద్యోగుల సంఘానికి మాత్రమే ప్రతినిధి అని, టిఎంఆర్పీఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర కార్యదర్శి దప్పుల చంద్రయ్య అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యాసాగర్ ఎమ్మార్పీఎస్ నాయకులను, కార్యకర్తలను అనేకసార్లు భయభ్రాంతులకు గురిచేస్తూ ఇబ్బందులు పెట్టడం జరిగిందని దానిని సహించబోమని అన్నారు. టిఎమ్మార్పీఎస్‌కు, మందుగల విద్యాసాగర్‌కు ఇక నుంచి ఎలాంటి సంబంధం లేదని, ఆయన మాదిగ ఉద్యోగుల సంఘం ప్రతినిధిగా మాత్రమే ఉంటారని తెలిపా రు. సమావేశంలో ఎడపల్లి మండలాధ్యక్షులు సామెల్, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పోసాని, జిల్లా అధికార ప్రతినిధి రామకృష్ణ, పట్టణ ప్రతినిధి పెద్దింటి సురేష్, వీరపురం పోశెట్టి, పట్టణ అధ్యక్షులు లింగయ్య, మహేందర్, ఉప్పలం సాయిలు, పోశెట్టి, మాతంగి రాములు, పాల్గొన్నారు.

కాళేశ్వరంపై కహానీలు ఎందుకో..?

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అధికారమివ్వగా.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి నీరందిస్తామని మైకుల ముందు ఊదరగొట్టారని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గాలకు నీరందించడం అటుంచితే.. అవినీతిమయమైంది మాత్రం నిజం కాదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం నిర్మాణ టైంలో బస్సులను పెట్టి ప్రజలకు చూయిస్తే, ఇప్పుడు ఆ ప్రాజెక్టు ఏ స్థితిలో ఉందో అర్థమవుతుందని తెలిపారు. ప్రజాధనం ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడిందని వివరించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే కవితమ్మ నీకు ఎందుకంత భయమని ప్రశ్నించారు. తెలంగాణలో మీకు నూకలు చెల్లాయని, అందుకోసమే సంవత్సరం ముందు తెలంగాణ నినాదాన్ని మరిచి, బిఆర్ఎస్ పార్టీని నిర్మించుకున్నది అందుకేనని పేర్కొన్నారు. అవినీతి, అక్రమ, అహంకారపూరిత పరిపాలనను వ్యతిరేకిస్తూ ప్రజలు చెంపపెట్టు తీర్పు ఇచ్చినా, మీకు గుణపాఠం కాలేదని పేర్కొన్నారు. త్వరలో ప్రభుత్వం జరిపే విచారణలో దోషులుగా తేలి జైలుకు పోవడం ఖాయమని తెలిపారు. ఇంకా తెలంగాణ ప్రజలను మభ్య పెట్టే ఆలోచనను విరమించుకొని, ప్రతిపక్షంగా తెలంగాణ అభివృద్ధి కోసం ప్రభుత్వానికి సహకరించాలని కోరుతున్నామని పేర్కొన్నారు.

రోగులకు వైద్యం అందేదెన్నడో..?

- కోర్టులో స్థల వివాదంలో నిలిచిన ప్రారంభోత్సవం

నవతెలంగాణ-బోధన్

గ్రామీణ ప్రాంత రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించా లనే లక్ష్యంతో గత ప్రభుత్వం పలు గ్రామాల్లో పల్లె దవాఖానాలను నిర్మించింది. కానీ సాలూర మండలం హున్స గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన పల్లె దవాఖాన నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు. దాంతో దవాఖానాలో గ్రామస్తులకు వైద్య సేవలు అందడం లేదు.



కోర్టులో స్థల వివాదంతో..

పల్లె దవాఖానా నిర్మించిన స్థలం తమదని జక్క సంజీవ్ పటేల్ అనే వ్యక్తి గతంలో అక్కడ ఎలాంటి నిర్మాణం జరగనీయకుండా పంచాయతీ పాలకులకు తెలిపారు. ఈ స్థలంలో ప్రభుత్వం ఏదైనా నిర్మాణం చేయాలంటే తమ నాన్న విగ్రహం పెట్టాలని అయితేనే తాను అంగీకరిస్తానని పేర్కొన్నారు. కానీ అలాంటిదేమీ లేకుండా ఆ స్థలంలో గల షెడ్డు తొలగించి వారి అనుమతి లేకుండా పంచాయతీ పాలకులు పల్లె దవాఖాన నిర్మాణం చేపట్టినట్టు జక్క సంజీవ్ పటేల్ తెలిపారు. దాంతో తాను హైకోర్టును ఆశ్రయించి పంచాయతీపై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. స్థలం వివాదం కోర్టులో ఉండడంతో నెలలు గడిచినా స్థల వివాదం పరిష్కారం కాలేదు. దాంతో ఆసుపత్రి భవనం నిర్మాణం పూర్తయినా ప్రారంభోత్సవానికి నోచుకోక గ్రామస్తులకు వైద్య సేవలు అందని ద్రాక్షలా మారింది. తనకు జరిగిన నష్టాన్ని చెల్లించి, తన నాన్న విగ్రహం అక్కడ ప్రతిష్టిస్తే ఆ స్థలాన్ని పంచాయతీకి ఇవ్వడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని జక్క సంజీవ్ పటేల్ పేర్కొన్నారు. పంచాయతీ పాలకులు ఆయన డిమాండ్లను పరిష్కరిస్తారో లేక భవనం అలాగే వదిలేస్తారో అటు అధికారులు, పంచాయతీ పాలకులే నిర్ణయించాలి.

పాఠశాలను పరిశీలించిన నాబార్డ్ జిల్లా మేనేజర్



పాఠశాలను పరిశీలిస్తున్న జిల్లా మేనేజర్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండలంలోని చందూర్, ఘన్‌పూర్ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సంబంధించిన ప్రత్యేక తరగతి గదులను, డిజిటల్ క్లాసులను జిల్లా నాబార్డ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థులకు ప్రత్యేక క్లాసులను తీసుకొని మంచి ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న అందించే భోజనం విషయంలో వంట గదులను తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక వసతులు ఉన్నందున ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు ఉపాధ్యాయులు, సిఆర్‌పి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-వర్ని

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి భారీ మెజారిటీతో ఘన విజయం సాధించటంతో చందూర్ మండలం ఘన్‌పూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో సన్మానం చేసి, పుష్పగుచ్ఛం అందజేశారు. గ్రామ అభివృద్ధి సంక్షేమాలపై ఎమ్మెల్యే గ్రామ నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో మండల సెక్రెటరీ సంజీవ్, ప్రచార కార్యదర్శి లాలబోయి, దాసరి గంగారాం, చందర్, సాయగౌండ, గైని సాయిలు, సలీమ్, టి.సాయిలు, గంగాధర్‌గౌడ్, బ్యాంకు గంగాధర్, బంజే నారాయణ తదితరులున్నారు.



108లో మహిళ ప్రసవం

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం పెంటఖుర్దు గ్రామానికి చెందిన నందినికి మంగళవారం వేకువజామున పురిటినొప్పులు రావడంతో ఆమె కుటుంబీకులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. దాంతో 108 అంబులెన్స్ వాహనం వారి ఇంటి నుంచి ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పురిటినొప్పులు ఎక్కువై ఆమె ప్రసవించినట్టు ఈఎంటి రాధాకృష్ణ తెలిపారు. నందినికి ఇది రెండవ కాన్పు అని బాబు తల్లి పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని వారిని బోధన్ జిల్లా ఆసుపత్రిలో చేర్పించినట్లు ఈఎంటి రాధాకృష్ణ తెలిపారు.

ప్రగతి భవన్‌ను జ్యోతిబాపూలే భవన్‌గా మార్చడం హర్షనీయం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి చింతల శంకర్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ప్రగతి భవన్‌ను జ్యోతిబాపులే భవన్‌గా మార్చడం హర్షనీయమని, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు బిసి సంక్షేమ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతల శంకర్ తెలిపారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇటీవల సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతి భవన్‌ను జ్యోతిబాపులే భవన్‌గా పేరుమార్చడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. అదే కోణంలో సమాజంలో ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్ ఖరారు చేసి బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వంగా నిరూపించుకోవాలని కోరారు. బీసీలను గత ప్రభుత్వం అణిచివేసిందని దాంతో బీసీలు ఐక్యంగా మారి ఈసారి జాతీయ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించారని అన్నారు. బీసీల అండదండలతో విజయం సాధించినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ బీసీల మద్దతు ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందని అన్నారు. బీసీలను చులకన చేసి చూడడంతో బీసీల్లో రగిలిన ఆవేశం బీసీలను అందరిని ఒక్కతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించిందని అన్నారు. పార్లమెంట్లో తక్షణమే బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, అలాగే జనగణన, కుల గణన వెంటనే చేపట్టాలని కోరారు. బీసీలకు చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, అలాగే 33 శాతం బీసీ మహిళ రిజర్వేషన్లు బీసీలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని లేని పక్షంలో బిజెపిని ఓడిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. బీసీ మహిళలకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సబ్ కోటా పెట్టాలని చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లే అంతిమ లక్ష్యంగా పోరాడుతున్నామని తెలిపారు. వారికి నామినేట్ పదవులు, స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశాలు కల్పించాలని కోరారు.



మాట్లాడుతున్న కార్యదర్శి చింతల శంకర్

నర్సరీ, ప్లాంటేషన్‌ను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంట, రామారెడ్డిలో ఎంపీడీవో సవితారెడ్డి, ఏపీవో ధర్మారెడ్డి ప్లాంటేషన్‌ను, నర్సరీని మంగళవారం పరిశీలించారు. రామారెడ్డిలో మల్చారి తోటను పరిశీలించి, రైతుల నుంచి సాగు వివరాలను తెలుసుకున్నారు. మద్దికుంటలో నర్సరీని పరిశీలించి, బ్యాగ్ ఫీలింగ్, వాటర్ అందజేత, విత్తనాలు నాటడంపై పలు సూచనలు చేశారు. మొక్కలు నాటే సమయానికి, నర్సరీలో మొక్కలను ఏపుగా పెంచి ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు కామెల్లి చిన్నస్వామి, రజిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు గండిమాసానిపేట విద్యార్థినులు



ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ పరిధిలోని గండిమాసానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థినిలు ఎస్.సరోజ, ఎస్.భులీ 42వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు అతిఖుల్ల తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాలబాలికల జట్లను ఎంపిక చేయడానికి ఉప్పల్‌వాయి ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన పోటీల్లో మంచి ప్రదర్శన కనబరిచిన సరోజ, భులిలను నిర్వాహకులు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజులు మాట్లాడుతూ.. ఇటీవలే కర్ణాటకలో జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొన్న సరోజను అభినందిస్తూ మిగతా విద్యార్థినిలు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకొని మన పాఠశాలకు, మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎంపిక పట్ల గ్రామస్తులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ నెల 20, 23 వరకు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కొమరంభీమ్, అసిఫాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ పోటీల్లో పాల్గొని మన జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు.

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- వార్షిక ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలు పూర్తి చేయాలి
- జిల్లా విద్యాధికారి రాజు

నవతెలంగాణ లింగంపేట్

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వార్షిక ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయులు పాఠశాల బోధనలు పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి రాజు అన్నారు. మంగళవారం మండలంలోని పోతాయిపల్లి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆయన సూచించారు. ప్రతి పాఠశాల 100శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేపట్టాలన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల నైపుణ్యతను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలన్నారు. విద్యార్థుల ప్రగతి ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. వార్షిక ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలు బోధించాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం రాగిజావను తాగారు. ఆయన వెంట సెక్టోరియల్ అధికారి వేణు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.



మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి

చలికి వణుకుతున్న జనం



నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ప్రజలు చలికి వణుకుతున్నారు. వాతావరణం మార్పులతో ముఖ్యంగా వృద్ధులు చలికి వణికిపోతున్నారు. కొందరు ఉదయం బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. 10 గంటల తర్వాతనే ఇంట్లో నుంచి బయటకు వెళ్తున్నారు. సాయంత్రం కూడ తొందరగానే ఇంట్లో ఉండిపోతున్నారు. చలి నుంచి రక్షించుకునేందుకు మరికొందరు మంటలు కాచుకుంటున్నారు.

ఆరుతడి పంటలపై దృష్టి కేంద్రీకరించాలి

- ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రేవంత్

నవతెలంగాణ-తాడ్వాయి

రైతులు ఆరుతడి పంటలపై దృష్టి కేంద్రీకరించాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రేవంత్ తెలిపారు. మండలంలోని ఎర్రపహాడ్ గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు ఈ రబీ సీజన్‌లో వేరుశనగ, కుసుమ, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు వంటి పంటలు వేసుకునే సమయంలో విత్తనాల రకాలు, విత్తన మోతాదు, విత్తన శుద్ధిపై సమగ్రంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వాడవద్దని సూచించారు. అవసరమైన మేరకే ఎరువులు వాడుకొని అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఆరుతడి పంటలు వేస్తే తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అనిల్‌రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్, విస్తరణ అధికారి రాకేష్, రైతులు విట్టల్‌రెడ్డి, మల్లేష్ రెడ్డి, సంగారెడ్డి, గంగారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త రేవంత్

గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో
ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-బోధన్

సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, సాధరణ సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు బోధన్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న 9 నుండి 13 సంవత్సరాల లోపు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు 1,50,000 సంవత్సరాదాయం, పట్టణ ప్రాంత విద్యార్థుల ఆదాయం రెండు లక్షల రూపాయల వరకు ఉండాలని తెలిపారు. డిసెంబర్ 18 నుండి జనవరి 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.

విద్యార్థి ప్రతిభ, స్థానికత, విద్యాసంస్థల రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రవేశపరీక్షలు నిర్దేశించినట్లు తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన సర్పంచులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామానికి చెందిన సర్పంచులు మంగళవారం ఉదయం ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్‌మోహన్‌రావును మర్యాదపూర్వ కంగా కలిశారు. మండలంలోని రాంపల్లి స్కూల్ తండా సర్పంచ్ పరశురాం నాయక్, పర్మల్ల తాండ సర్పంచ్ సునీత ప్రకాష్‌తో పాటు వినోద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలు యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో సర్పంచులు హర్షం వ్యక్తం చేశారు.



ఎమ్మెల్యేను కలిసిన సర్పంచులు

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండలంలోని భిక్కనూర్ గ్రామంలో మంగళవారం ఎల్లారెడ్డి దేవి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు యశ్వంత్ రామచంద్ర, ఆసుపత్రి సిబ్బంది షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా అధిక చలి ఉన్నందున గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఎల్లారెడ్డి స్టేషన్ ఎదురుగా నూతనంగా దేవి ఆసుపత్రి నిర్మించినట్లు ఆసుపత్రి ఎండి మహిపాల్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలోపాల్గొన్న వైద్యులు

పిల్లలతో సహా తల్లీ అదృశ్యం

నవతెలంగాణ-లింగంపేట్



ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యమైన ఘటన మండలం లోని బాణాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. లింగంపేట ఎస్సై ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన డప్పు నవనీత, గత 15 రోజుల క్రితం ఇద్దరు కుమారులైన శ్రీహరి, ప్రణయ్‌తో కలిసి ఇంటి నుంచి వెళ్లింది. నవనీత ఆచూకీ కోసం బంధువుల ఇండ్లల్లో వెతికినా ఫలితం లేకుండా పోయింది. దీంతో నవనీత తండ్రి నరసింహులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నవనీత ఆచూకీ గుర్తించిన వారు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై ప్రభాకర్ తెలిపారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒకరి మృతి



నవతెలంగాణ-దోమకొండ

ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒకరి మృతి చెందిన ఘటన దోమకొండలో మంగళ వారం చోటుచేసుకుంది. ఎస్ఐ మురళి తెలిపిన వివరాల ప్రకారం.. దోమకొండ మండల కేంద్రానికి చెందిన ఉసికే అశోక్ (52) గ్రామంలోని కుడి చెరువు వద్ద కాలకృత్యాలు వెళ్లి క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. మృతుని భార్య ఉసికే నర్సవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-పిట్లం



పురుగుల మందు తాగి గిరిజన యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని బండాపల్లి తండాలో చోటు చేసుకుంది. ఏఎస్ఐ లింబాద్రి వివరాల ప్రకారం.. మండలంలోని బండాపల్లి తాండకు చెందిన పెల్య మోతిలాల్(42) సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య సుందర్‌బాయ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

- ఎంఈవోకు వినతి



నవతెలంగాణ-భీంగల్

మండలంలోని బెజ్జోరా గ్రామంలోగల ఉన్నత పాఠశాలలో గణితం, బయాలజీ ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ భీంగల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంఈఓ స్వామికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. మూడు నెలల క్రితం జరిగిన ఉపాధ్యాయ బదిలీలో భాగంగా గణితం, బయాలజీ బోధించే ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారని, అప్పటినుండి ఆ పోస్టులు ఖాళీగానే ఉన్నాయని, దీంతో విద్యార్థులకు ఈ సబ్జెక్టుల్లో బోధన అందడం లేదని అన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు ఎంఈఓను కోరారు.

సిపిఐ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులకు సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి షబ్బీర్ అలీని, బోధన్ శాసనసభ్యులు మాజీ మంత్రి పి.సుదర్శన్ రెడ్డిని, పిసిసి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని మంగళవారం కలిసి శాలువా, బొకేలతో సిపిఐ బృందం సన్మానించారు. పి. సుధాకర్, వై.ఓమయ్య, ఇమాన్ అలీ, రాధాకుమార్, భాను చందర్, ఏఐటియుసి జిల్లా నాయకులు చక్రపాణి సన్మానించారు.

దేశవ్యాప్త మెడికల్ రిప్రజెంటేటివ్స్ సమ్మెకు మద్దతు

- సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్

నవతెలంగాణ-కామారెడ్డి

నేడు దేశవ్యాప్తంగా మందుల, వైద్య పరికరాలపై జీఎస్టీని పూర్తిగా తొలగించాలని సేల్స్ ప్రమోషన్స్ ఎంప్లాయిస్ యాక్ట్‌ను పటిష్ఠంగా అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న మెడికల్ రిప్స్ సమ్మెకు తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సేల్స్ ప్రమోషన్స్ ఎంప్లాయీస్ డిమాండ్స్ అయిన ఆన్లైన్లో అమ్మకాలు జరుగుతున్న మందులను వెంటనే ఆపాలని, సేల్స్ ప్రమోషన్స్ ఎంప్లాయిస్ ఫ్యాక్టరీ 1976ను పటిష్ఠంగా అమలు చేసి ప్రభుత్వ రంగ మందులను పునరుద్ధించాలన్నారు. వైద్య ఆరోగ్య రంగానికి జీడిపిలో ఐదు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నేడు జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా నాయకులు రవీంద్ర చారి మహేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, సంతోష్ పిలుపునిచ్చారు.

ప్రజలకు ఇబ్బందులు కలగొద్దు

- ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావ్
- పలు శాఖల అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పలు శాఖల అధికారులతో ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం అంగన్వాడీ, ఆరోగ్యశ్రీ, వైద్య, పశుసంవర్ధక శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలతో జరుగుతున్న పనులను పనితీరును తెలుసుకున్నారు. ప్రతి ఒక్క అధికారి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు సిడిపిఓ సరితా, సీనియర్ సహాయకులు మహిపాల్, జూనియర్ సహాయకులు రవి, సూపర్‌వైజర్‌లు భారతి, లత, హారతి, పోషన్, అభియాన్, సమన్వయకర్త ప్రసాద్, ఆరోగ్యమిత్ర సభ్యులు సాయిబాబా, అనిల్, పశుసంవర్ధక శాఖ డివిఅండ్ఏ హెచ్ఓ డాక్టర్ సింహరావ్, అసిస్టెంట్ డైరెక్టర్ సుభాష్, ఆయా మండలాల డాక్టర్లు, డిసిఎస్ఓ మల్లికార్జున్ బాబు, ఏఎస్ఓ నిత్యానంద, డిటి సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే..

పట్టణ కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో అయ్యప్ప స్వామి గుడిని అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆరోగ్య శ్రీ సిబ్బంది..

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావ్‌ని మంగళవారం ఆరోగ్యశ్రీ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము 2008 సంవత్సరం నుంచి రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టులో ఆరోగ్యమిత్రులుగా విధులు నిర్వహిస్తున్నామని తమకు క్యాడర్ విషయంలో చాలా అన్యాయం జరిగిందని అన్నారు. అన్‌స్కిల్ ఎంప్లాయిస్‌గా సాలరీ ఇస్తున్నారని తెలిపారు. కానీ తాము డిగ్రీ, పీజీలు చేశామని హాస్పిటల్ నందు రోగులకు సంబంధించిన వివరాలను డాటా ప్రాసెసింగ్ వర్కు కూడా తామే చేస్తున్నామని తెలిపారు. కనుక స్కిల్ ఎంప్లాయిస్‌గా గుర్తించి తమకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌గా క్యాడర్‌ని కల్పించి రూ.35000 జీతం ఇవ్వాలని కోరారు. విధి నిర్వహణలో ఎవరైనా మృతిచెందినట్లయితే వారికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆరోగ్యమిత్రలు ఎ.సాయి బాబు, అనిల్‌కుమార్, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

మాచారెడ్డి ఎంపీపీపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

నవతెలంగాణ-కామారెడ్డి

అక్రమ మైనింగ్ నడుపుతున్న మాచారెడ్డి ఎంపీపీపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కలిసి జిల్లాలోని మాచారెడ్డి మండలం, మంథని దేవనపల్లిలో జరుగుతున్న అక్రమ మైనింగ్ నడుపుతున్న మాచారెడ్డి ఎంపీపీపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ మైనింగ్ వల్ల రైతులు, గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ పేలుళ్ల శబ్దాలకు బోరుబావులు పూడుకుపోతున్నాయని చెప్పారు. ఇష్టానుసారంగా బ్లాస్టింగ్‌లు చేయడంతో పంట పొలాల్లో పని చేసుకునే మహిళలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాయి ముక్కలు తగిలి చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే చుట్టుపక్కల గ్రామాల ప్రజల పశువులైన మేకలు, బర్లు, ఆవులు దాంట్లో పడి చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇదంతా జిల్లా ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులతోటి మాచారెడ్డి ఎంపీపీ లోపాయికరి ఒప్పందం కుదుర్చుకొని నడిపిస్తున్నాడని తెలిపారు. ఈ విషయానికి సంబంధించి రెవెన్యూ మినిస్టర్‌తో పాటు ముఖ్యమంత్రికి నాలుగు పేజీల లేఖ రాయనున్నట్లు ఆయన వివరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా వ్యవసాయ సంఘం కార్యదర్శి కొత్త నరసింహులు తదితరులున్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విగ్రహ ప్రతిష్టాపనకు హాజరుకావాలని కవితకు ఆహ్వానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్‌లో ఈనెల 25 నుండి 29 వరకు నూతన అయ్యప్ప స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన సభలో పాల్గొనాలని కోరుతూ ఎమ్మెల్సీ కవితను ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాదులో సగహంలో కవితని కలిసి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజ్ విర్, అవారి పెద్దబాజన్న, భోగ శ్యామ్, క్యాతం మల్లికార్జున్, అయ్యప్ప మాలధారణ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

నవతెలంగాణ-రెంజల్

కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వివరించేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శంకర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వీరన్నగుట్ట, వీరన్నగుట్ట తండా గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 17 శాఖలకు సంబంధించిన అంశాలపై ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హత ఉండి ఇంతవరకు లబ్ధి పొందని వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని వారు సూచించారు. 17 శాఖలకు సంబంధించిన అధికారులు ఈ సంకల్ప యాత్రలో పాల్గొని ప్రజలకు వివరించారు. అనంతరం ప్రభుత్వ పథకాల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి వీరన్నగుట్ట సర్పంచ్ అధ్యక్షత వహించగా సంకల్పయాత్రను విజయవంతం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ ప్రమోదిత, సూపరిండెంట్ శ్రీనివాస్, ఆర్.రవికుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రమీల రాణి, బ్యాంకు మేనేజర్ లక్ష్మీనారాయణ శాస్త్రి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రసాద్, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రావణ్ కుమార్, కరిపే రవీందర్, స్థానిక నాయకులు రాజనర్సు, గుంజే గంగాధర్, హుస్సేన్, గ్రామ కార్యదర్శులు రాజు, వెంకటరమణ, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, ఆయా గ్రామాల ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వేణుగోపాల్



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను మంగళవారం పిసిసి అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు సచివాలయంలో మంత్రికి హార్థిక శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు.

పసుపు ఉడకబెట్టి యంత్రం అందజేత

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



మండల కేంద్రంలోని మహిళా సంఘ సభ్యురాలికి సబ్సిడీపై పసుపు ఉడకబెట్టే యంత్రాన్ని ఐకెపి అధికారులు బ్యాంక్ అధికారులు మంగళవారం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఆంధ్ర బ్యాంక్ సహకారంతో ఐకెపి ప్రోత్సాహంతో పసుపు ఉడకబెట్టి యంత్రానికి ఐదు లక్షల రూపాయల రుణం మంజూరు చేస్తూ 35 శాతం సబ్సిడీపై ఆహార శుద్ధి యంత్రాన్ని అందజేయడం జరిగిందని ఐకెపి ఎపిఎం రవీందర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు ఐకెపి అధికారులు వివో ఏలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఇందూర్ ప్రజలకు రుణపడి ఉంటా

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఇందూర్ ప్రజలకు రుణపడి ఉంటానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నిజామాబాద్ నగరంలోని 8వ డివిజన్‌లోని సాయినగర్‌కు చెందిన తులసిబాయి షిండే భజరంగ్ నివాసం వర్షానికి ఇల్లు నష్టపోయిన కుటుంబానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అండగా నిలిచారు. ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్త, చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇంటిని నిర్మించి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించిన ఇందూర్ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. ట్రస్ట్ ద్వారా ఇంటిని నిర్మించి నీడ కల్పించినందుకు ఎంతో సంతోషంగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి శాయశక్తులాకృషి చేస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు మఠం పవన్ కుమార్, అంబదాస్, రవి, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

ఎమ్మెల్యే భూపతిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని చింతలూరు గ్రామస్తులు శాలువాతో సన్మానించి పూల బొకే అందజేశారని మండల యువజన విభాగం అధ్యక్షులు వినోద్ మంగళవారం తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేను కలిసి సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు.



బోధన్ ఎమ్మెల్యేను కలిసిన వ్యవసాయ అధికారి



నవతెలంగాణ-రెంజల్

మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, బోధన్ ఏడిఏ సంతోష్, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. రైతులకు అందుబాటులో ఉంటూ సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన సూచించారు. రైతుల ఇబ్బందులను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

నర్సరీలను పరిశీలించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి



మాట్లాడున్న జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి

నవతెలంగాణ-మాచారెడ్డి

మాచారెడ్డి, పాల్వంచ మండలాల్లోని చుక్కాపూర్, బండ రామేశ్వర్‌పల్లి గ్రామాలలో నర్సరీలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మంగళవారం పరిశీలించారు. అనంతరం మండల గ్రామీణ అభివృద్ధి కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, ఐకెపి సిబ్బందితో సమా వేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో బాలకృష్ణ, ఉపాధి హామీ ఏపీవో సా యిబాబా, ఏపిఎం శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఐకెపి సిబ్బంది, చుక్కాపూర్, బండరామే శ్వర్‌పల్లి పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

ఆలయంలో అభిషేకం బుక్ చోరీ

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణంలోని దక్షిణకాశీ శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయంలో అభిషేకానికి సంబంధించిన బుక్ చోరీ జరిగిందని ఆలయ ఈవో శ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. శనివారం టికెట్ కౌంటర్‌లో అభిషేకం బుక్ లాకర్‌లో పెట్టి వెళ్లగా.. ఆదివారం ఉదయం లాకర్ తెరిచేసరికి అభిషేకం బుక్ చోరీ జరిగిందని సుమారు రూ.18,500 విలువగల బుక్ చోరీ జరిగిన కారణంగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.

రాజ్యాంగ విలువలు కాపాడుకోవాలి

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్ర రామారావు

నవతెలంగాణ-ఎడపల్లి

భారత రాజ్యాంగ విలువలను నేటి యువత కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్ర రామారావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోగల తెలంగాణ గురుకుల బాలికల కళాశాల, పాఠశాలలో మంగళవారం ఆయన బాలబాలికలకు జన విజ్ఞాన వేదిక ముఖ్య అంశాలను వివరించారు. రాజ్యాంగంపై ఏడవ తరగతి, 12వ తరగతి బాలికలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. మౌలిక నిర్మాణం, సెక్యులరిజం, ప్రాథమిక విధుల్లో 51, ఏహెచ్, శాస్త్రీయ దృక్పథంపై.. ఆయన వివరించారు. రాజ్యాంగ రక్షణ అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రణాళిక అంశాలను అర్థం చేసుకోవాలన్నారు. రాజ్యాంగంపై కులమతాల పేరిట అనేక దాడులు జరుగుతున్నాయని ఆయన గుర్తుచేశారు. మన సాంస్కృతి నిర్మాణం కోసమై ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని ఆయన మరోసారి గుర్తుచేశారు. కార్యక్రమంలో తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డి, మాధురి, నాగరాణి, శంకర్‌గౌడ్, బాబు కిరణ్, పాఠశాల, కళాశాలలోని అధ్యాపకులు బాలికలు పాల్గొన్నారు.



కోదండరాంను కలిసిన ఎన్ఎస్ఎఫ్ నాయకులు



నవతెలంగాణ-బోధన్

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సారథి కోదండరాంను జిల్లా కేంద్రంలో ఎన్ఎస్ఎఫ్ కార్మిక సంఘం నాయకులు ఉపేందర్, దేవదాసి, బాలకృష్ణ, శ్రీనివాస్ మంగళవారం కలిసి వారి సమస్యలను విన్నవించారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి వేతనాలు ఇప్పించాలని, అలాగే ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కృషి చేయాలని ఆయనను కలిసి విన్నవించారు.

బీసీల సంక్షేమ నూతన కమిటీ నియామకం



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బీసీల సంక్షేమ కోసం ముందుండి పోరాడుదామని బీసీ నాయకులు అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు ఆర్. కష్టయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఆర్.సత్యనారా యణ అనుమతితో రాష్ట్ర సెక్రెటరీ సుజీత్ ఠాకూర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పోతన్కర్ లక్ష్మీ నారాయణ, జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు, రాష్ట్ర ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి రేవంత్ అధ్వర్యంలో జిల్లా బీసీ సంక్షేమ కమిటీని మంగళవారం నియమించారు. జనరల్ సెక్రటరీగా ఎనుగందుల మురళి, జిల్లా ఉపాధ్యక్షులుగా రాయగిరి లక్ష్మి నరసింహ, ఎం. లక్ష్మణ రావు, సెక్రెటరీలుగా న్యాంతబాద్ రవీందర్, అంబటి శ్రీనివాస్ గౌడ్, జమాల్పూర్ రమేష్, షేక్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.సుధాకర్‌కు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీల సంక్షేమ కోసం ముందుండి పోరాడుదామని, బీసీలు ఐక్యంగా ఉండి ముందుకు సాగుదామని అన్నారు.

ప్రధానమంత్రి బీమా యోజన పథకాన్ని వినియోగించుకోవాలి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీఓ

ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి బీమా యోజన పథకాన్ని వినియోగించుకోవాలని పడకల్ బ్యాంక్ మేనేజర్ అన్నారు. మండలంలోని పడకల్ కేస పల్లి గ్రామాలలో వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం ఎంపీడీవో బ్రహ్మానందం ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. ప్రధానమంత్రి బీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డ్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, వ్యవసాయ సంబంధ కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేశారు. అనంతరం కేసుపల్లిలో ఏఎన్ఎం సుజాత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో బ్రహ్మానందం, ఎం పి ఓ యూసుఫ్ ఖాన్, వ్యవసాయ అధికారి దేవిక, ఆయుర్వేదిక డాక్టర్ లలిత, ఏపీఎం రవీందర్ రెడ్డి, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు హెల్త్ సూపర్వైజర్లు గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ ఎమ్మెల్యేను కలిసిన యువత

నవతెలంగాణ-రెంజల్

బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి గెలిచిన తర్వాత మొదటిసారిగా నియోజకవర్గాన్ని సందర్శించగా నీలా గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువత బాబు, ఎస్కే సమీర్, షేక్‌షారులు ఆయనను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. తమ గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.